The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండపత్రిక

తూర్పుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపఁబడును

సం॥ చందారూ ౬-౦-౦
అర్థ ,, ,, ౩-౦-౦
విడి ప్రతిక ౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn.) MONDAY 24-12-1934

103497

ప్రాఁ పత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ మార్గశిర శు॥ ౪ సోమవారము ౨౦-౩-౪౪ఫ. { సంచిక ౬౨

ఆంధ్రమహాసభావాఙ్మయము

ఉచితము

ఖమ్మమును మహాసభ సంబంధమైన, ఆహ్వానసంఘాధ్యక్షులయొక్కయు, అధ్యక్షులయొక్కయు, మహాసభా ధ్యక్షురాలి యొక్కయు ఉపన్యాసములు ముద్రితప్రతులును, కేంద్రసంఘ నివేదిక ప్రతులును మా కార్యాలయమున కొన్ని ప్రత్యేకముగా మహాసభకు రాజాలకపోయిన ఆంధ్రసోదర సోదరీమణుల కంపుటకై యుంచబడినవి.

టపాల్వ్యయములకొరకు అణాచీటి టికట్లుపంపినవారలకెల్ల ఉచితముగా పంపబడును. సభకు [illegible] అని చెప్పవలసిన పనిలేదు అందరును లాభముపొందెదరుగాక!

కార్యదర్శులు { స. [illegible] రెడ్డి బి.ఏ. బి.ఎల్.
{ [illegible] హనుమంతరావు

ఆంధ్రనిధికి విరాళములు

క్రింది విరాళములను వందనములతో అంగీకరించుచున్నాము:—ఇవి కేంద్రసంఘ ప్రచారమునకు చేయబడిన వాగ్దానములు తరువాత వసూలుచేసి పంపబడినవి.

నిజామాబాదు

శ్రీ హరిజన్ ఆంధ్ర గ్రంథాలయ కార్యదర్శి గారిద్వారా స్థానిక తామిరా మకోర్యాల యమునిందలి సోదులనుండి మొత్తము రు. ౫-౭-౦. మనిఆర్డరుకు ౨ అణాలు పోగా.	రు. ౫-౫-౦

డాకూరు

ఏ. నారాయణరెడ్డిగారు, కార్యదర్శి, శ్రీసచ్చిదానంద గ్రంథాలయము, డాకూరు (మెదకు జిల్లా)	౩-౧౪-౦

వివరములు రు.

శ్రీయుత కృష్ణారెడ్డిగారు మొ॥ కోల్పాలి	౨
చౌదరి వెంకటరాముగారు	౧
శ్రీ లక్ష్మారెడ్డిగారు	౧
శ్రీప్రభుగారి వీరారెడ్డిగారు	౧
శ్రీ కకెలం రామన్న గుప్తగారు	౧
శ్రీ అప్పాజిపల్లి మల్లారెడ్డిగారు	౧
ఒక ఆంధ్రసోదరుడు (గుప్తదానము)	౧
మొత్తము రు.	౭
మ. ఆ. ఫీజు రెండణాలు	
మిగత	౩-౧౪-౦

జోగిపేట

శ్రీయుత మదిరనారాయణగుప్తగారు	౨-౦-౦
,, బస్వరామయ్య ,,	౨-౦-౦
,, ఎదిరనారాయణ ,,	౨-౦-౦
,, అంబలిగె గౌరప్ప శ్రేష్ఠిగారు	౧-౪-౦
,, కోపాలవీరన్న ,,	౧-౦-౦
,, రంగనాగన్న గుప్తగారు	౧-౦-౦
,, దేవరశెట్టిబాలయ్య ,,	౧-౦-౦
,, కటకం బాలయ్య ,,	౧-౦-౦
,, గాండ్ల జోగయ్యగారు	౧-౦-౦
,, వెలిగె రామప్పగారు	౧-౦-౦
,, రాంపల్లి రామన్న గుప్తగారు	౧-౦-౦
మొ.	౧౪-౪-౦
మనియార్డరుఫీజు	౦-౪-౦
మిగత	౧౪-౦-౦
మాడుజిల్లా మొత్తము రు.	౨౩-౪-౦

సు. ప్రతాపరెడ్డి
మా. హనుమంతరావు
కార్యదర్శులు.

తృతీయాంధ్ర మహాసభ

ఆంధ్రనిధి వసూళ్లు

కల్లూరులు

శ్రీయుత కట్టారం కృష్ణారెడ్డిగారు	౫-౦-౦
సంఘములతో చిల్లరవసూళ్లు దీనిలో ౫ అణాలు చెల్లనివి	౬-౫-౫
మొ. రు	౧౧-౫-౫

హాలీలు

శ్రీయుత రామానుజస్వామి ఆయుర్వేదచారిగారు	౨-౦-౦
,, చావా భద్రయ్యగారు	౧-౦-౦
,, కిల్లా సూరయ్యగారు	౨-౦-౦
,, వరసింగ ప్రసాదుగారు	౨-౦-౦
,, సాము నేని పాపయ్యగారు	౫-౦-౦
,, చిమనోము గ్రామస్థులు	౫-౦-౦
,, వెంకటప్పగారు చిమనోముల	౨-౦-౦
,, కొండపల్లి సీతారామస్వామిగారు	౧-౦-౦
,, కంకిపాటి అమృతరావుగారు దేశముఖు రు ౫ అలో	౩-౦-౦
,, చావా అప్పయ్యగారు రాయన్నపేట	౨-౦-౦
,, వి. రామిరెడ్డిగారు, మల్లారెడ్డిపేట, సిరిసిల్ల తా॥	౩-౦-౦
,, రాఘవరెడ్డిగారు అంకుసాపురము ,,	౫-౦-౦
,, కొమరగిరి వెంకటరంగారావుగారు దేశపాండ్యా మం. బాజాపల్లి [వార్షికము]	౨-౦-౦
,, మందుముల రామచంద్రరావుగారు హైకోర్టువకీలు, హైద్రాబాదు	౧౦-౦-౦
,, మర్త్యం వెంకటరంగారెడ్డిగారు హైకోర్టువకీలు హైద్రాబాదు	౧౦-౦-౦
,, మర్త్య వెంకటరామయ్యగారు	౧-౦-౦
,, షంషాబాదు గ్రంథాలయమువారు	౨-౦-౦
సంఘములలో చిల్లరవసూళ్లు	౧౫-౨-౦
మొత్తము రు.	౩౨-౨-౦
రు ౧౧-౫-౫ [కల్లూరు]	౧౩-౦-౯
మొత్తము	౭౫-౨-౯

పై మొత్తము వందనములతో అంగీకరించితిమి. పైవారు కాక ఈ క్రిందివారు వాగ్దానము లొసగిరి:—

శ్రీయుత పైడి హనుమయ్య చౌదరిగారు	౫-౦-౦
,, కొండబోలు వెంకయ్య ,,	౫-౦-౦
,, వాసుదేవ మొదల్యారుగారు సికింద్రాబాదు	౧౦-౦-౦
,, బత్తుల బసవయ్యగారు, శేషాద్రి లెచిద్ధయ్యగారు, కృష్ణాపురము, ఖానాపురము	౨౫-౦-౦
,, పన్నిభావములక్ష్మినర్సయ్యగారు భూచవరం	౧-౦-౦
,, యన్ రామస్వామిగారు సికింద్రాబాదు	౨-౦-౦
,, మ్యాడా గోపయ్యగారు మోటమర్రి [పోష్టు మధిర]	౨-౦-౦
,, వెంకటస్వామిగారు వకీలు హైద్రాబాదు	౧౦-౦-౦
,, గుమ్మళ్ళ నారాయణస్వామిగారు ,,	౫-౦-౦
,, కీసర సత్తెయ్యగారు	౫-౦-౦
,, జి. మాధవయ్యగారు	౨-౦-౦
,, వేములఅప్పయ్యగారు, పెదబీరవల్లి	
,, కొండపల్లిసీతారామరావుగారు బొమ్మకల్లు	౫-౦-౦
,, మంచికంటి తిరుమలరావుగారు ఖమ్మము	౧౦-౦-౦
,, హరిసీతారామశాస్త్రిగారు ఎఱ్ఱుపాలెము	౫-౦-౦
,, పద్మశాలీయసంఘము వరంగల్లు	౫-౦-౦
,, గుప్తదానము C/o రామకోటీశ్వరరావుగారు హనుమకొండ	౫-౦-౦
,, రామకోటీశ్వరరావుగారు	౧౦-౦-౦
,, కొండాపురంనరసింహారెడ్డిగారు వార్షికము	౨౫-౦-౦
,, చెన్నముకొండ చినవీరయ్యగారు ప్లీడరు ఖమ్మము	౫-౦-౦
వాగ్దానముల మొత్తము	రు ౧౪౪

కల్లూరు వాగ్దానములు

శ్రీయుత మామునూరు రాజేశ్వరరావుగారు, మామునూరు	౫-౦-౦

సురవరము ప్రతాపరెడ్డి
మా. హనుమంతరావు
కార్యదర్శులు

మాదేపల్లి రైతుల స్థితి

మాదేపల్లి ౯-౨-౧౯౪౪

మ, రా, గోలకొండపత్రికాధిపతిగారికి వందనంబులు

అయ్యా

గోలకొండపత్రిక సంచిక ౫౬ పుటలలో మాదేపల్లి రైతులమొఱకుజవాబు ప్రకటించినదిచూచితిమి ఆదాయశాఖ వున్నతాధ్యక్షు లగుటచే టాస్కరుగారు, మాకేదారుగారు కరీంనగరుజిల్లా ప్రవాసంలోపరిస్థితిని చూచుటకుదయచేసి నప్పుడువీరిచిల్లకాలువాకాకు వారురాగలరని తెల్సినదెల్లనుండియు న్నియూళ్ల రైతులువచ్చిరి అప్పటికి శ్రీవారుకరీంనగరు నుండి సుల్తానాబాదు వైపువెళ్లినారని తెల్సి కొన్ని దరఖాస్తులు టప్పాద్వారా నర్వాణపరిస్థితి తెల్పుచు పన్నుమాఫీకొరకు పంపుకొనిరి ఈజిల్లాలో మొత్తముమీద ప్రవాస రెండుఅణాలుమాత్రము ఫలించినది. అదీపైరువాల్లుఅణాలు. కొన్నిచోట్ల ఆరయొనిమిది అణాలకన్న యెక్కువ ఫలించలేదు అట్లాయుతుదివారముల్లో పైమొదటివారములోవర ములుకురిసిన పిరుచాలకయెండిపోయు పైరులు రక్షింపబడినవికాని ఆదివరపయెండిపోయినవాటిని, మరియురోగములవలన నష్టమైన వాటికెంతమాత్రములాభము కాలేదు ఈగ్రామములో ఆబీపైరు ధూంపరోగమువలన నష్టమైనందున చఉదై లేదిన తలపు మాల్ దరఖాస్తులు జవాబుతహసీల్దారు సాహెబ్ గారివద్దయిచ్చి యున్నందున వారుచూచి బహిమత్ లేదీనవచ్చి గుంటగాని ౨-౩ కేర్లు వెళ్లినవాటికిపూర్తి ధారామాఫీ గుంటగాని ౪-౫-౬ కేర్లువెళ్ళిన వాటికి ౨ పాళ్ళమాఫీ, ౧పాలువసూలు విధించినారేకాని ఆరునేర్లకన్న యెక్కువ అనగా ౯ అయిన మాఫీ దొరకలేదు. ఈగ్రామంలోని రైతులు నూటికితొంబదివంతు లేదలే. ఇచ్చటవొక రైతుయొక్క ఈసంవత్సరము వ్యవసాయ సంబంధమయిన ఆదాయవ్యయము చూడుడు ఏమి ఈపుల్కటి పురాణమని ప్రకటించరనే భయముకలదు. దయచేసి ప్రకటించగలరు.

దిలిసు యెన్ని యకరములు ఆల్కినది		ఫలిత యెన్ని పల్లాలు	వెలయెంత
మక్కలు	౯	౪	రు౩౨
జొన్నలు	౨౪	౩	రు౨౪
పెసలు	౧౨	౧	రు౯
నువ్వులు	౫	౧౫౦	రు౨౧
వడ్లు	౨౦	౭౦	రు౪౦౦
			౪౮౬

వ్యయము.

రు౪౧౬ సర్కారిపన్ను ప్రవాస, అబిలకు కలిపి. రు౩౦ పైరుకోనికి కలుపుతీయుటకు ౪ నెలలకు రు౭౦ పనివాండ్లకు జీతము లు రు౩౦విత్తనాలు౧౫౫. పైక్రమం ఆదాయముపోగా నష్టము పైగా సంత్సరముపట్టుకుతిరిగాండ్లు పైగా కుటుంబపోషణ యూవరవ్రికయదినములలో పెండ్లిండ్లు మొదలగునవి వీరేలజరుగకొనవలెనని పైనసూచించినపన్ను తేద్యము చేసినభూములకే యింకపడావున్న భూములరబీలో చేర్చినారు. అవి రు౧౫౦ మట్టుకు అవు. ప్రతి రైతుకు యెంతకుతగినవారికంతనష్టమూకలదు సంఘ వదయామయులగు ప్రభుత్వమువారు కష్టదినములలో వారిబిడ్డలమగు మమ్మేయూమస్థిని సవాసముద్రిమధ్యనుండి ఒడ్డునకు చేర్చగలరనే ధైర్యముతో నున్నారము మొ మాఏకొన్నిచోట్లనో తప్పమిగత జిల్లాఅంతనిరికగ నేనున్నదనవచ్చును. తామువన్ను మాఫీసంగతి కప్రలము గ యెప్పటికప్పుడు పత్రికాముఖమున తెల్పుచుకొనయూపిటిలో నున్న మమ్ము బ్రతికింపుకొండు

ఇట్లువిధేయుడు ఒకమాదేపల్లిరైతు

స్థానిక వార్తలు

చెరకుపంట నిపుణునిపరిశీలన

బ్రిటిషు ప్రభుత్వమువారి చెరకుపంట నిపుణుడగు రావుబహద్దరు వేంకటరామయ్యగారు కోయంబత్తూరునుండి ఇచటికి మన ప్రభుత్వమువారి ఆహ్వానముపైన వచ్చి ర నుండి ౧౦ డిసెంబరువరకు హిమాయతుసాగరు, సంగారెడ్డి, పటంచెరు మున్నగు ప్రదేశములను [illegible] ప్రదేశములను చూచిరి. ఇచ్చట చెరకు అభివృద్ధికి అనుకూల పరిస్థితులు కలవని తెలిసికొనిరి. చెరకుపంట వృద్ధియగుటనుగూర్చిన నివేదికను వారు కోయంబత్తూరు వెళ్లి పంపుచెదరని ప్రభుత్వ ప్రచురణశాఖవారు ప్రకటించినారు

— —

సూబేదారుల కాన్ఫరెన్సు

సూబేదారు లందరును మాల్గుజారి సహాకమాలో సభచేయుచున్నారు. వీరిసమావేశములు ఎన్నియో జరిగినవి.

—

బహాదుల్లా క్రికెటు పోటీలు

—

ఈఆటలు రా జనవరినుండి ౨౩ వరకు జరుగగలవు ఆయిదవ జనవరివరకు ప్రవేశించవలచినవారికి ప్రవేశము కలుగగలదు.

— —

పురపాలకసంఘముపై దావావిచారణ పేషీమార్పు

— —

నగరమున జరిగిన ఎన్నికలన్నియు అక్రమములు కనుక రద్దుకావలెను అని దివానిబల్దాలో వేయబడిన దావా పేషీ౧౩ బహమనుమాడుండెను. కాని పేషీమారి ౩౦ బహమనుమాడు పేషీ ఏర్పడినది.

—

పల్లెల మునిసిపలుసంఘము

— —

నగరములోని బల్దియా హద్దులలో నుండువారు మునిసిపలు పరిపాలనమును గోర్చుకొనుటకును కష్టముల నివారించుకొనుటకును ఒకసంఘమును స్థాపించుటకు ఇటీవల శ్రీయుత పాండురంగరావు జోషి బి ఏ. ఎల్ ఎల్ బి. గారి యింటిలో నొకసభజరిగెను. సభ్యులను చేర్చుకొనుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

— —

సర్ అక్బర్ హైదరీగారు

— —

వీరు బొంబాయినుండి ౧౨ బహమనునాడు నగరమునకు తిరిగివచ్చిరి.

పటముల బహిరంగపరచుట

— —

౧౫ ఆబాన్ నాడు సుల్తానుబజారులోని యుంగుమెన్సు ఇంప్రూవ్మెంటు సొసైటిలో నవాబ్ హైదరనవాజ్జంగుగారు రేడియో యంత్రముయొక్క [illegible] జరుపు[illegible] ఆసందర్భమున నవాబు సాలారుజంగుగారియొక్క, దివానుబహాదరు అరవముదు అయ్యంగారియొక్కయు పటములు సొసైటిమందిరమున బహిరంగపరచబడినవి

— —

కర్నాటక సాహిత్య పరిషత్తు

— —

రాయచూరులో సిపథ ౨౮ నుండి ౩౦ బహమనువరకు జరుగును. ఆసందర్భములో సారికామిక, వ్యవసాయ ప్రదర్శనములుకూడ జరుగగలవు. [illegible] తెలియచేసినచో [illegible] ప్రత్యేకముగా చేయుదురని [illegible] ఆహ్వానసంఘాధ్యక్షుడు తెలుపుచున్నాడు.

గోలకొండ పత్రిక

శ్రీభావనామ సం॥ మార్గశిర శు॥ ౪

సోమవారము

తృతీయాంధ్ర మహాసభ

౨

ఖమ్మంలో జరిగిన తృతీయాంధ్ర మహాసభలో నిమ్నజాత్యుద్ధరణ, వివాహసంస్కరణము, సాత్త్విక పూజావిధానములకు సంబంధించిన మూడుచిత్తు తీర్మానములను ప్రవేశపెట్టకుండుటకై అధికారులను కోరి జయమును గాంచినట్టి సోదరులు నిజముగా సనాతనులు కారనియు, ఏదో మనసున పెట్టుకొని సభావిజయమును తగ్గించజూచిన కొందరు స్వార్థపరులనియు మాకు అనుమానము కలదని గతసంచికలో సూచించియుంటిమి. ఇపుడు అట్టి అనుమానమునకు ఆధారములను వివరించెదము.

తెరచాటున చేరి మహాసభకు ఆటంకములు కల్పించునట్టి పిరికిపందలు కారు మా సనాతన సోదరులు. వారికే నైనను యిష్టము కానిచో వారు ధైర్యముగా తాము సనాతనులమని చెప్పుకొనుచు ముందుకువచ్చి తమ ప్రాతికూల్యమును వాదోపన్యాసముల ద్వారాగాని లేక మరియొక ప్రదర్శనము [డిమాన్‌స్ట్రేషన్] ద్వారాగాని తెల్పుకొనియుందురు. ఇప్పుడు సనాతనులు ఎవరుగాని ప్రత్యక్షముగా నట్టి ప్రాతికూల్యమును దెల్పియుండ లేదు.

అదియునుగాక సూచితతీర్మానములను సనాతనులైనవారు పూర్తిగా త్రోసి పారవేయవలసిన అవసరమే లేదు. వాటిలో కొన్ని భాగములను వదలియో లేక మరియొకవిధముగానో తీర్మానములను సవరించి ప్రవేశపెట్టించియుండిన ఒక పక్షము నిజమైన సనాతనులైనచో ఉభయపక్షములకు సంతృప్తికల్గియే యుండెడిది. అదియెట్లో చూడుడు.

వివాహసంస్కరణములను గూర్చిన తీర్మానములో కన్యాశుల్క వరశుల్కములు తగనివని యున్నది. సనాతనధర్మమే యిట్లు విధించుచున్నది. సనాతనధర్మ ప్రకారము అయిదురోజులు జరుగవలసిన వివాహములు ఒకరోజే జరిపించి వివాహవ్యయములను తగ్గించుటకు ఒప్పుకొన్న సనాతనులు ఉత్సవార్థమై చేయబడు వివాహవ్యయములను తగ్గించుటకు ఒప్పుకొనరని మేము కొనజాలము. విషమవయోవివాహము సనాతనధర్మమందుగాని సనాతనాచారమందుగాని బద్ధమై లేదనియు, మీదు మిక్కిలి అది నీచమనియు కూడ సనాతను లంగీకరించు విషయమే. పోగా యిక ఒక్క బాల్యవివాహమనుచోట వివాదము వచ్చును. సనాతనులు అందుకు రాజీగా యేదో యొక నిర్ణీత వయస్సును సూచించి సమస్యను పరిష్కరించియుండవచ్చును.

ఇక నిమ్నజాత్యుద్ధరణమును గూర్చిన తీర్మానము. తీర్మానములో నిమ్నజాతులవారి విద్య, పరిశుభ్రత, సౌజన్యములను పెంపొందించవలెనని కలదు. సనాతన, సంస్కర్తలను విశేషము ప్రబలియున్న బ్రిటిషిండియాలో కూడ సనాతనులు నిమ్నజాతులవారి విద్యాభివృద్ధికి, ఆజాతులకు పరిశుభ్రత అలవరచుటకు, ఆర్థికాభివృద్ధికి అంగీకరించి యున్నారు. కాని వారు కోరునది ఒక్కటే, అస్పృశ్యులనువారిని దగ్గఱకు రానిచ్చుట కూడదనునది. మనసనాతనులు అంతకంటె బిగబట్టి నిమ్నజాతులవారి ఆర్థిక వైజ్ఞానికాభివృద్ధి కూడ పనికిరాదందురని మేము నమ్మజాలము. కావలసినచో తీర్మానమందలి 'సౌజన్యాదులను' అనుచోట ఆ విశేష్యమును తీసివేయుంచి, 'వారి కష్టములను' అనుచోట ఫలానికష్టములను అని నిర్వచించిన చాలదా?

ఇక సాత్త్విక పూజావిధానమును గూర్చిన తీర్మానములో 'గర్హించుచు' అను మాటకు బదులు యేదో యొక మృదువైన మాటను పెట్టినచో నిజముగా సనాతన ధర్మరక్షణకై పట్టుదలగలవారు సంతృప్తి జెందియే యుందురు.

కాబట్టి సభలో ప్రవేశపెట్టకూడదనబడిన తీర్మానము లే మూడుగలవో ఆ మూడును సనాతనులకు సంపూర్ణముగా త్రోసివేయదగినవి కావు. అందువల్ల నిజముగా సనాతనులే యైనచో ఆ మూటిని తెరచాటున చేరి భగ్నము చేసియే యుండరు. ఇప్పుడు సదరు తీర్మానములు తెరచాటునుండియే భగ్నము చేయబడినవి గాన అందుకు కారకులు సనాతనమతములో మొండివిశ్వాసము గలవారు కాక స్వార్థపరులని అనుమానించుటకు అవకాశము గలదు.

కాని యిట్లు మెన్నివిధముల ఊహించినను యిదియిట్లే యని నిశ్చయముగా జెప్పవీలు కాకున్నది. మహాసభలో, యింతవరకు చర్చించుచుండిన మూడు తీర్మానములు రానందుకు యెవరెవరిపై యెంతవరకు బాధ్యతగలదో కూడ నిర్ణయించుట కష్టము. అయితే ఒకటిమాత్రము స్పష్టము. అధికారుల విషయమున మౌనమే జాగ్రత్తయైనను, సభలో సదరు తీర్మానములను ప్రవేశపెట్టరాదు, పెట్టినచో మాకు ఆగ్రహము కలుగును అని అధికారులకు దరఖాస్తుల నిచ్చినవారెవరో కొందరు కలరుగదా! వారిచర్య న్యాయదృష్టి గలవారిచే నెల్లని రసింపబడుటనిశ్చయము. ప్రకృతిచే ముందడుగు వేయుయువకులును, సంస్కరణాభిలాషులును యెవరెవరు మహాసభకు ప్రతినిధులుగా పోయియుండిరో వారు ఆ తీర్మానములను మహాసభలోకి తేకుండుటలో చూపిన ఔదార్యము వారికి జయమే కాని అపజయమని చింతింపవలసినదెంతమాత్రము కాదు. ఎట్లన ప్రజాభిప్రాయము యొక్క సానుభూతియంతయు వారి ఔదార్యమునందు కేంద్రీకరింపబడును. వారి ఔదార్యమెంత గొప్పగ కనబడుచుండునో వారి సంస్కరణ పక్షమున్ను అంతత్వరగ వృద్ధిగాంచగలదు. వారి ప్రతిపక్షులు సనాతనులే యైనచో, ఆ సనాతన పక్షము అంతత్వరగ ప్రజాభిప్రాయ సానుభూతిని పోగొట్టుకొనగలదు. ప్రతిపక్షులు సనాతనులు కాక స్వార్థపరులై యుండినచో ప్రజాభిప్రాయము వారి చర్యలను తీవ్రముగ గర్హించుట నిశ్చయము.

టప్పాఖానాలో ద్రవ్యాపహరణము

ఖైరతాబాదు టప్పాఖానాలో ద్రవ్యాపహరణము జరిగినది. నేరస్థుడు పట్టుబడలేదు. పోలీసువారు శోధించుచున్నారు.

హత్యానేరము విచారణ

ఖుద్దాపు ౧౨౬౮ కేఫస్లిలో సుందరరాయను పూజారిని ఆ మెసోదరిని చంపిన కేసు యిప్పుడు హైదరాబాదులో ఉన్నత న్యాయస్థానము [హైకోర్టు] నందు విచారింపబడుచున్నది. న్యాయాధిపతి నవాబు నాజరుయార్ జంగు బహదరుగారు నిందితులు [illegible] విచారించుచున్నారు.

గీతాజయంతి

నగరములో సనాతనధర్మసభతరఫున జగన్నాథద్వారము, బేగంబాజారు [illegible] గీతా జయంత్యుత్సవము జరుపబడినది. రామదయాళుగారు [illegible] రాజాధనరాజగిర్జీగోస్వామిగారు అధ్యక్షత వహించిరి. [illegible] రాము గారు, చరణదాసు గారు గీతాతత్త్వము పైన ఉపన్యసించిరి. బాలబాలికలు గీతములు పాడిరి. పతకములు బహుమానములిచ్చిరి. పండిత మాధవాచారిగారు గంభీరోపన్యాసము గావించిరి. అధ్యక్షుని ఉపసంహారోపన్యాసముతర్వాత సభ సమాప్తమైనది.

పట్టభద్రుల సంఘము శాఖాస్థాపన

ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టభద్రుల సంఘమునకు ఒక శాఖ గుల్బర్గాలో స్థాపింపబడినది. దీనికి న్యాయమూర్తి వజీర హిమాయతు ఖాన్ సాహెబ్, శ్రీ సుత [illegible] రావు గారు బి ఏ. ఎల్ ఎల్ బి కార్యదర్శిగా నెన్నుకొనబడినారు.

మసీదులలో దొంగతనము

మహబూబునగరములో ౫ కంజాఖానాదు ఆహ్ దెహ దీపుకుని మసిందిఒక౫౦రూపాయలవిలువగల గడియారమును యజమానుడు సాయంత్రమున జామసీదునుండి [illegible] పెట్టుకొన్నప్పుడే పనుకుకొంగిలింపబడినది. పోలీసువారు శోధించుచున్నారు

అలవెన్సు యిచ్చుట

సివిలుసర్వీసు అభ్యర్థులకు ఏ కిందివారికి నెలకు రు ౫౦ల చొప్పున అలవెన్సు యిచ్చుచున్నారు. వీరు బ్రిటిషుయిండియాకు వెళ్లి ట్రైనింగు పొందవలయును.

[౧] మహమ్మదు హబ్బులు అజీజీఖాన్ (కొత్వాలి)
[౨] సిరాజమహమ్మదుఖాన్ (టపా)
[౩] చంద్రికాంతరావుగోడే (అకాలతు)
[౪] మహమ్మదు తాహామసీ (మాలు)
[౫] మ వజీముద్దీను అన్సారి (,,)

అంజుమనె ఇత్తెహాదు తరక్కీ

యీసంఘముయొక్క వార్షికోత్సవము ౧౧ బహమన్ మాడు జరిగినది. నియమావళి యంగీకరింపబడినది. యింక ముందు తరువాతి కార్యక్రమము నిర్ణయింపబడినది.

రహమత్‌బీ! నిన్నగాక మొన్న యెల్లమ్మ

ఆసిఫునగరము కాపురస్తు రాలగు యెల్లమ్మయను తేనుగు మనిషి తురకలలో కలిసిపోయినది. కొత్తపేరు రహమతుబీ అట!

"వాజిజు" పత్రికకు ప్రభుత్వ సహాయము

ఈపత్రికకు సంవత్సరమునకు రు, ౩౬౦౦ సహాయమిచ్చుటకు ప్రభుత్వము వారంగీకరించినారు.

తమాషా ముచ్చట్లు

సింగన్న అద్దంకికి పోయివచ్చాడు

పెద్దమనుష్యులంతా పట్నంనుండి మోటార్లు తీసికొని ఖమ్మంపోవాలెనని అనుకుంటూవుంటే నేనూ మెల్లగా సంగతి వినుకొని వాళ్లకంటె ముందే పోదామని రైల్లో పొయ్యాను. పోయి అక్కడి సంగతంతా వినుకోకుండానే వాపసువస్తామని తయ్యారైనాను. మిత్రులంతా సింగయ్యా అద్దంకికి పోయివచ్చినాడయ్యా అనబట్టినారు. వాళ్ల హాస్యాలకు తాళలేక నిలచిపోయినాను.

వకీళ్ల పిరికితనము

ఖమ్మంలో మనమిష్టమువచ్చినట్లా ఆట ఆడవచ్చు అనుకొనివుంటిని. ఎందుకంటారా రెండేండ్లనాడు గోలకొండపత్రికలో "ఖమ్మంవకీళ్ల పిరికితనము" అనిపెద్దపెద్ద అక్షరాలతో వకవార్త రాసివుండిరి. ఎవరో బ్రిటిషుఇండియానుండి వక స్త్రీ వుపన్యాసమిస్తానని వచ్చిందంట. ఆమె మొఖ్లాటిమనిషో యేమో ఆమెనుచూసి వకీళ్లంతా దాపెట్టుకున్నారట.

యిప్పుడు వేలకొద్దిమందిమగవాళ్లుఆడవాళ్లు అక్కడికిపోతే యింకేముంది. పర్వాలేదనుకుంటిని కాని కాలం మారిపోయింది. యిప్పుడు కనబడిందంతా వకీళ్లదబ్బానే. పాపం వకీళ్లకు పట్టరానికోపంవచ్చిందంట- రావూరుని. వక ఖైటూరి పటేలుపట్వారీలో ఆహ్వానసంఘం పెద్దలంట. వకీళ్లెవ్వరుకూడా అందులోలేరు. వాండ్లకు నామర్దాగా కనిపించింది వ్యవహారమంతా. ఇక సభను భగ్నముచేయకుండా వుంటామా చూడు మాదెబ్బ అని అందులో మీసాలు గాగా పెరిగిన వకాయన మీనాలువడదిప్పి సవాలువేసినాడు. అసలు విచారిస్తే పట్వారీలకు వకీళ్లకు తేడాయేమిటిరాఅంటె పట్వారీలు మిడిల్ ప్యాసైనారు. వకీళ్లుకూడా కొందరైనా మిడిల్ ప్యాసైనారు. నాలుగొక్క సనదేహెచ్చు. అయితే పట్వారీలకు తెలుగులో మంచి పాండిత్యమువున్నది. దేశకాలపాత్రలెరిగినారు. ఇంతేకదా నాలుకెక్కిరికి.

భూమికే అంటు దోషము

ప్రధమతబలే నుతిఃకాపాతః ఎప్పుడంటేనే ఖమ్మంసువారొక తమాషాచేసినారు- సభామంటపం కట్టబడినభూమి తొక్కటువాడనితోటి అధికార్లవద్దదరఖాస్తుయిప్పించినారట. నా భూమిమీద పెండాలు కట్టినారు. అందుమాలమాదుగులువచ్చి కూర్చుంటారు. నాభూమి అపవిత్రమైపోతది నామత విశ్వాసములకు భంగముకలుగుతది. కాబట్టి పెండాలు పెరికివేయించేది అని యీప్రకారంగా దరఖాస్తుయిచ్చినాడట. పాపము. సేవ్యంచేసేభూమిదానికీఅంటే. ఉత్తప్పుడు ఎందరు దాంట్లో బహిర్భూమికి పోతువుండిరో మొత్తానికి ఆహ్వానసంఘమువారిపక్షాన వాదించే వకీలేడీ' ఖమ్మంవకీళ్లంతా ఖిలాఫ్- ఇకెట్లా. అప్పుడు వేరేస్థలము నుండి వకీలును బట్టుకవచ్చి నజాయిష్లు ఖానూను వగైరా చదివించి అధికారికి నచ్చచెప్పి ఆదరఖాస్తును బుట్టదాఖిల్ చేయించినారు.

రాయబారము

భారతానికి కృష్ణరాయబారముంటే ఖమ్మంలోకూడాచిన్నభారతముగయ్యారవుతుంటె రాయబారము లేకుండా యెట్లావుంటుంది.

వక నవ్వాబ్ సాబుభారతమంతావిని ఏక్ బుడ్డా ఏక్ లడ్కా (పోట్టా) సబ్ ఝూటా అన్నాడు. అంటే భీష్ముడు అభిమన్యుడుతప్ప తక్కినవాండ్లెవ్వరు వీరులుకారు. అని అభిప్రాయపడ్డారట. ఇక్కడకూడా మాకు ఒకబుడ్డా(మాడపాటివారు) ఒకపోట్టా (కాడుపోట్టి) బూర్గులవారు) దొరికినారు వీరిదేరంగమంతా.

సభకు రెండ్రోజులముందు బూర్గులరామకృష్ణారావుగారున్న ముందుములరామచంద్రరావుగారున్న ఖమ్మంపోయినారు- అక్కడి వెళ్ళి, కోమట్లు అంతవరకే పక్షమ్ పనాతనులైపోయినారు ఉత్తసనాతనులేకాదు వీరసనాతనులైనారు. చుట్టుపట్టు గ్రామాలనుండి యిరవైపైగా సన్నారు పంతొమ్మిది బ్రాహ్మణులుకూడా హాజరైనారట. బండ్లమీద తాటాకులపుస్తకాలు (చెదిమంటకు కాదునుమండి) శాస్త్రాలు యింకా నానా గ్రంధాలు పట్టుకొనివచ్చినారట. ఘనాంతంఘ... విశారదులు బాగా చదువుకొన్న శాస్త్రులు... ఆచార్య శేఖరులంతా జమాయించినారంట' హైదాబాదునుండి వకపండితుడు వచ్చి మాసనాతనాచారాన్ని మంటగలుపుతారంట. చూస్తాను ఎట్లాచేస్తారో చూస్తాంఅని గర్జించ... పెట్టినారంట? తీరా దీనివ్యవసాన మేమంటే ఆ వూళ్లో సత్యం కుకాణాల్లో వస్త్రాలు... లేకుండా ఖద్దరునుమాత్రం మళ్లీమద్రాసుకు మన్మోహన్ గంచెట్టిగారికి స్పెషల్ బండిలో వకవ్యాగను వస్త్రం పంపుమని తాపుదార్గా ఆజ్ఞాపించుకున్నారంట.

ఇంతేపూర్తిగా యుద్ధసామగ్రి తయారైనా మొత్తానికి బ్రాహ్మలుకదా. మంత్రాలకు మామిడికాయలు రాల్తవా? యేమో సమయానికి ... అని ... పెండాలుకాల్చడానికి సిద్ధముచేసి పెట్టినారు జాగ్రత్త అన్నారంట!

ఎల్చీలు.

ఇట్లా మసాలాసిద్ధమౌతూవుంటె బూర్గులవారు ఖమ్మంలోదిగినారు అక్కడివారు వీరిని రాయబారులనుగా భావించుకున్నారు "ఎల్చీలు" అని తురకంలో పేరుపెట్టుకున్నారు. వీండ్లనుచూసి వాండ్లకింకా దర్పముయెక్కువైంది. తాలూక్దారిగారివద్దకిపోయి వీరు మామతానికి విరుద్ధంగా తీర్మానాలు తెస్తువున్నారు. కావు ననభకు సెలవియ్యకూడదన్నారంట తాలూక్దారుగారన్న ఉభయులు సుముఖం అయితే సరే లేకుంటే లేదన్నారంట. ఎందుకంటె సనాతనులు రాబోవును అనుకున్నారేమో. అయితే ఆక్షేపణీయమైన తీర్మానాలేమిటిఅంటే అస్పృశ్యతా దోష నివారణము, బాల్యవివాహనిషేధం దేవాలయములో ప్రవేశం, హరిజనులు మనుష్యులుగాను ఆవులవంటిజంతువులుగాను తులసివంటిచెట్లుగాను పోనీ వాండ్లసమస్య విడిచివేస్తాము. బాలికలను పెండ్లిచేయకూడదంటె యేమాయె' బాలికలశరీరాలు చెడుతేవి, వారిసంతతి దుర్బలంగావుంటుంది అనేనా చెప్పబోయ్యేది. పోనీలేఅదీవొద్దు, దేవాలయంలో కొన్ని గోత్రాలు దున్నపోతులు బలియ్యకూడదు, అంటె అదీసెప్పా! సనాతనులు ప్రాణోహింసవద్దనుకుంటున్నా? అంటే అయ్యాగాకేమి ఆక్షేపణలేదు కాని మాసనాతనపార్టీలో బలియిచ్చేకార్యములుకూడాచేసినారు. నారికి యీతీర్మానంవచ్చుదన్నారట! సనాతులు పాడడంకొందరు నుద్దెలుకొట్టడం మరికొందరుతాళంవేయడం ఎల్చీలు నోరుతెరచుకొని చూడడం యిట్లా వకవింతల్నాటకం క్రిందమారింది.

తర్కమంటేతర్కం

ఎవ్వరెవ్వరికేవేవిరచ్చవో వాండ్లంతా తాలూక్దారువద్దకిపోయి నక్కెఅర్జిచేస్తాముఅంటే ఆతీర్మానంతీసేయించేదేనా? కోమట్లు ధర్మాదాయాన్ని పల్లికు కార్యాలకు యియ్యమంటారు. మేముచాలామట్టుకు మాధర్మాదాయాన్ని తిరుపతిషౌరాలకు పిల్లల పుట్టువెంట్రుకలరోజులకు కట్నాలకువాడుకుంటాము. కాబట్టి మాకీతీర్మానవచ్చుదు. సరైఅర్జీ అవుతదిఅనవచ్చు. బాలికలకు చదువుచెప్పవలె వకతీర్మానంవుంది. ఆడవాళ్లచదువుకుంటే చెడిపోతారు చేతికిరారు. చెప్పనక్కరలేదు. కావున సరైఅర్జీ అవుతది.

ఇంకసనాతనుల తర్కంచూడండి. వాళ్లపార్టీలో జంతుబలియిచ్చేవాళ్లున్నారట అయితే తాగేవాళ్లులేకుండాఉంటారా. ఎవరైతేజంతుబలియిస్తారో వారిలో కొందరైనా తాగేవారుంటారు. కావున మద్యపానంవద్దు అనేతీర్మానంకూడ చేయకూడదు. అది మొదలో చెప్పుటకు మరచిపోయినారు. వేశ్యావృత్తి సనాతనంగా వచ్చింది. ఇంద్రునికి వేశ్యలేకుంటే సభ చేయడు. ఇంద్రలోకంలో సంపాతిలోకమూ కొగిలింతలుదాక కన్యలు మనపోయమూ గాను, పౌండరికులు, యాగాలు యజ్ఞాలు యాగాలు సప్తాహాలు చేయనేరేము. కావున వేశ్యావృత్తినిరోధించిన తీర్మానము తేకూడదు. అన్నట్టే సర్వాత యీ పని కూడా జరిగింది.

సాని మేళం

ఒకతట్టు స్త్రీలసభ ప్రారంభంఅయింది. ఒకతట్టు ఖమ్మంలోని వకజోగంసాని అధికారివద్దకి హాజరైంది. అభినయయుక్తంగా చేతులువిసిరేస్తూ అయ్యా ఆడవాండ్లసభలో మావిశ్వాసాలకు విరుద్ధమైనా మాధర్మము ధ్వంసముచేసే అట్లాంటి తీర్మానాలు వేస్తువున్నారు. తక్షణమే సభ ఆపకపోతే యింకా మీదకొస్తారు ముదురువస్తారు. అన్నారట. ఘల్ఘుల్ రాగంతో అధికారియున లివాజలేంది. ఆయన కేమన్న ఆమెమాటలుతలకెక్కలేదు. లేకపోతే యేమౌతుండెనో యెవరికి తెలుసు

— — (సశేషము)



గాలిపటగ లెగురవేయువారికి హెచ్చరిక

[illegible]

[illegible] గారి మరణము

[illegible]

వైద్యశాఖ నాజముగారు

[illegible]

బ్రిటిషిండియా వైద్యశాఖాధికారి రాక

[illegible]

నల్లాలలో నీటియిబ్బంది

[illegible]

ZANDU Pharmaceutical Works Ltd. Bombay, 23

జాండూవారి సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములకై!

అఖిల భారత ఆయుర్వేద ప్రదర్శనములలో సువర్ణపతకములు బహూకరింపబడినవి.

అన్ని రకముల ఔషధములు గొప్పగా యంత్రములచేత సిద్ధపరుపబడుచున్న ఈ ఔషధములు భారత దేశమంతటను బహుళముగా వాడబడుచున్నవి.

ద్రాక్షాసవము

నరములకు బలమిచ్చు రుచిగలపానీయము శ్వాసకోశములకు బలమిచ్చి దగ్గు ఉబ్బసము మలబద్ధము తొలగించును. ప్రేగులయొక్క అలవాటులను తొలగించును.

౧౪ పౌను బి. జి. రు ౨-౦-౦
౧ పౌను బి. జి. రు ౧-౯-౦
౪ పౌను బి. జి. రు ౦-౧౪-౦

DOSE ... Manufactured by THE ZANDU PHARMACEUTICAL WORKS LTD BOMBAY

ZANDU'S Malaria Mixture THE ZANDU Pharmaceutical Works Ltd BOMBAY. MALARIA MIXTURE

మలేరియా మిక్స్చర్

చలివిడుపు జ్వరములకు గొప్పనివారిణి కడుపులో జ్వరబిళ్లలను పోగొట్టును, ప్రతిఖురాకును గుణమిచ్చుగలదని గ్యారంటీ నిచ్చుచుందుము.

౧ బుడ్డీ బి. జి. ౦-౧౪-౦
వి. పి. ఛార్జీలు ప్రత్యేకము.

కేసరీ జీవన్

దుర్బలుల పాలిటి కల్పవృక్షము వీర్యమును పుష్టిపరచి బలమును ఉత్సాహమును చేయును పత్యములేనియందు క్షయ మొదలగు వ్యాధులకు అద్భుతనివారిణి.

౧ పౌను బి. జి. రు. ౫-౦-౦   ౪ పౌను బి. జి. రు. ౨-౧౨-౦   ౦|౦ పౌను బి. జి. రు. ౧-౯-౦

ఏజంట్లు:— డోండే బ్రదర్సు   యస్. కే. లెగ్గే
జ్యోతిష మహోపాధ్యాయ మరియు ఆయుర్వేదశాస్త్రి
కాచిగూడచమన్, హైదరాబాదు (దక్కన్)
రసి జ న్ని

సోల్ ఏజంట్లు:— ... ... డి. జె. పారెఖ్ అండ్ కో
స్టేషనురోడ్డు, సికింద్రాబాదు.

అపాయసూచన

అన్నముమీద అసహ్యము, అజీర్తి, చిరాకు, మలబద్ధకము, వీర్యనష్టము మొదలగు లక్షణములు శారీరకశ్రమకరమగు శత్రువు నీమీద వచ్చి పడుచున్నదని తెలుపును.

అపాయ సూచనలు

పయివ్యాధులలో దేనిచేనైన బాధపడు దురదృష్టము నీకు తటస్థించినచో అగస్త్యసిద్ధిగాంచిన మా

ఆతంకనిగ్రహమాత్రలు

సేవించి నిన్నును, నీకుటుంబమును, నీదేశమును కాపాడుకొనుము.

౩౦ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఆతంకనిగ్రహఫార్మసీ,
౨౯, బ్రాడ్వే, మద్రాసు.

శ్రీలక్ష్మీ పండ్లపొడి

[illegible] పండ్లపొడి [illegible] అన్నివ్యాధులపోగొట్టును. కొవ్వులు, వాపులు, చీముకారుట దగ్గరాలను చాలావరకుచిది అన్నిచోట్లనుకోరుకును, [illegible] మోతా, కలదుకలదుపున్నవి. సొట్టం ౧కి. [illegible] పారివారికెవమీకే తెల్పును. టి. ఆర్. నారాయణ అండుకో. పోలుదేవజట్లు, ఆంధ్ర కమీషన్ ఏజంట్లు, తూర్పుబజారు, హైదరాబాదు.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్, మచిలీపట్టణము.

స్థాపితము 1923

బ్రాంచీలు: కాకినాడ, హైదరాబాదు, బెజవాడ, ఏలూరు
సబ్ ఆఫీసులు: సామర్లకోట, రాజమహేంద్రవరము.

క్రొత్త షేర్లు జారీచేయుట

అధికారము పొందిన మూలధనము   రు ౧౦,౦౦,౦౦౦
(ఇవి వాటా 1 కి రు 100 చొ॥ 10,000 వాటాలుగ విభజించబడినవి)
జారీచేయబడిన మూలధనము   రు ౧,౫౧,౦౦౦
చందాచేయబడిన మూలధనము   రు ౧,౩౫,౬౦౦
వసూలుచేయబడిన మూలధనము   రు ౧,౧౭,౩౫౦

ప్రస్తుతము జారీచేసిన మూలధనము   రు ౭,౪౭,౦౦౦

రు ౧౦౦లు విలువగల వాటా ౧ కి ప్రస్తుతము వసూలుచేయదలచిన మొత్తము రు ౫౦ మాత్రమే.
అప్లికేషనుతో యివ్వవలసిన మొత్తము   రు౧౦
[illegible] యివ్వవలసినమొత్తము   రు౨౦
తరువాత [illegible] యివ్వవలసినది   రు౨౦

ఈ బ్యాంకు పదిసంవత్సరములు జయప్రదముగా పనిచేసిన మీదట రాబోవు రిజర్వుబ్యాంకు షెడ్యూలులో మెంబరుగా చేరుటకును, ఆంధ్రదేశమందంతటను ముఖ్యపట్టణములలోను బ్రాంచీలు స్థాపించి వ్యాపారస్థులకు సౌకర్యములు కలగజేయుటకును మూలధనము హెచ్చుచేయుట అవసరమైనది. ఇట్టి అవకాశము నాంధ్రులు ముఖ్యముగా ఉపయోగించుకొని వాటాలను విరివిగా కొనకోరుచున్నాము.

ఈ బ్యాంకు యింతవరకు గత 10 సం॥ రల పైని సగటున నూటికి నెలకు ముప్పావల వంతున లాభమును పంచిపెట్టినది. షేర్లు బరాబరిని యివ్వబడును.

వివరములు, ప్రాస్పెక్టస్సు, అప్లికేషను ఫారములు కోరువారు హెడ్డుఆఫీసుకుగాని బ్రాంచీలకుగాని వ్రాసిన పంపబడును.

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛ్రల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
శ్రీశికంఠిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
చారుమీనారు	0-1-0
పంచముల చరిత్ర	0-3-0
హాలీకల్లాను జంత్రి	0-2-0
కార్డు కుటుంబవ్యాతులు 1,00 [illegible]	2-0-0
ప్రాంసరీనోట్లు [illegible]	2-0-0

వలయువారు [illegible]
గోలకొండపత్రికా కార్యాలయము, తూర్పుబజారు
హైదరాబాదు (దక్కన్).

REG. No. . . 25

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy